# ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం....

- ప్రతి గ్రామంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయాలి
- ప్రజల వద్దకే వెళ్లి సమస్యలు పరిష్కరించడం మంచి పరిపాలనకు నిదర్శనం



3

DD9 వార్త

తెలుగు దినపత్రిక

ఆదివారం 26-04-2026



తెలంగాణ హక్కులు, ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా 'తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్)' పార్టీని ప్రకటించిన కల్వకుంట్ల కవిత, రాష్ట్రానికి అంకితభావంతో పనిచేసే పార్టీగా దీనిని తీర్చిదిద్దుతానని స్పష్టం చేశారు. మేడ్చల్ జిల్లా మునీరాబాద్ లో జరిగిన భారీ సభలో ఆమె కొత్త రాజకీయ దిశను వెల్లడించారు.

# తెలంగాణ కోసం ప్రాణం పెట్టే పార్టీగా టీఆర్ఎస్

6

## మునీరాబాద్ వేదికగా అట్టహాసంగా పార్టీ ఆవిర్భావ సభ

- "కవితక్క కాదు... కవితమ్మనే" అంటూ భావోద్వేగ పిలుపు
- తెలంగాణకు 'అమ్మ'గా పాలన అందిస్తానన్న కవిత
- ముఖ్యమంత్రి లక్ష్యంతో కొత్త రాజకీయ ప్రయాణం ప్రారంభం
- 'పాంచజన్యం'తో ఐదు కీలక హామీల వెల్లడి
- ఉచిత విద్య, వైద్యం, రైతు సంక్షేమం, ఉపాధి, సామాజిక న్యాయం అజెండా
- వేలాది మంది కార్యకర్తల సమక్షంలో కవిత ప్రసంగం
- పార్టీ జెండా ఆవిష్కరణ... పసుపు, నీలం, ఆకుపచ్చ రంగులు ఆకర్షణ
- తెలంగాణ జాగృతి నుంచి రాజకీయ శక్తిగా మారిన కవిత ప్రయాణం

# ఉపాధి పనుల్లో కూలీల గోస... పట్టించుకునేది ఎవరు?



9

- ఎండలో పనులు... తీవ్ర ఇబ్బందులు
- నీడ లేక, తాగునీరు లేక అలమటిస్తున్న కార్మికులు
- వడదెబ్బ నివారణ చర్యలు పూర్తిగా గల్లంతు
- మజ్జిగ, మందుల పంపిణీ ఎక్కడా కనిపించని పరిస్థితి
- ఉదయం 6కే పనులు... 8కే ఎండతో ఇబ్బంది
- ఎండ తీవ్రతలోనే పనులు కొనసాగిస్తున్న కూలీలు

# భద్రాద్రి రామాలయంలో జీర్ణోద్ధరణ పనులు ప్రారంభం



4

- వైభవంగా అంకురార్పణ.. పవిత్ర జలాలతో ప్రోక్షణ
- పాల్గొన్న చినజీయర్ స్వామి, వేద పండితులు



తెలంగాణ హక్కులు, ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా 'తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్)' పార్టీని ప్రకటించిన కల్వకుంట్ల కవిత, రాష్ట్రానికి అంకితభావంతో పనిచేసే పార్టీగా దీనిని తీర్చిదిద్దుతానని స్పష్టం చేశారు. మేడ్చల్ జిల్లా మునీరాబాద్ లో జరిగిన భారీ సభలో ఆమె కొత్త రాజకీయ దిశను వెల్లడించారు.

# తెలంగాణ కోసం ప్రాణం పెట్టే పార్టీగా టీఆర్ఎస్



## మునీరాబాద్ వేదికగా అట్టహాసంగా పార్టీ ఆవిర్భావ సభ

- **తెలంగాణ జాగృతి నుంచి రాజకీయ శక్తిగా మారిన కవిత ప్రయాణం**
- **ప్రజా సమస్యలపై పోరాటమే లక్ష్యమని స్పష్టం**
- **తెలంగాణ రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీసిన టీఆర్ఎస్ ఆవిర్భావం**

**డిడి9 వార్త,మేడ్చల్**

తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామంగా కల్వకుంట్ల కవిత కొత్త పార్టీ 'తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్)'ను అధికారికంగా ప్రకటించారు. మేడ్చల్ జిల్లా మునీరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ ప్రాంగణం (అద్వయ కన్వెన్షన్ సెంటర్)లో నిర్వహించిన భారీ బహిరంగ సభలో వేలాది మంది కార్యకర్తల మధ్య పార్టీ ఆవిర్భావాన్ని ప్రకటించారు. "తెలంగాణ కోసం ప్రాణం పెట్టే పార్టీ కావాలి... అందుకే టీఆర్ఎస్" అంటూ కవిత తన పార్టీ లక్ష్యాన్ని స్పష్టంగా వెల్లడించారు. "కవితక్కను కాదు... కవితమ్మను... తెలంగాణకు అమ్మగా నిలుస్తా" అని భావోద్వేగంగా ప్రకటిస్తూ, ముఖ్యమంత్రి కావడమే తన లక్ష్యమని తెలిపారు. అమ్మనై తెలంగాణ ప్రజలకు పరిపాలన అందిస్తానని కల్వకుంట్ల కవిత ప్రకటించారు. మేడ్చల్ జిల్లా మునీరాబాద్ లోని ప్రొఫెసర్ జయశంకర్ ప్రాంగణం లో శనివారం ఉదయం ★తెలంగాణ రాష్ట్ర సేన టీఆర్ఎస్ పార్టీని ప్రకటించారు.

### రేవంత్ రెడ్డి కర్కోటకుడు... నియంత సీఎం" – కవిత ఫైర్

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కవిత తీవ్ర విమర్శలు గుప్పించారు. వెలుగుమట్లలో అన్ని అనుమతులు ఉన్నప్పటికీ ప్రజల ఇళ్లను కూల్చివేశారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఆ ఘటనలో గర్భిణీకి గర్భస్రావం జరిగిన ఘటన తన కళ్లముందే నిలిచిపోయిందన్నారు. రెండు నెలల చిన్నారి హత్య జరిగినా కేసు నమోదు కాలేదని ఆరోపించారు. గురుకులాల్లో విద్యార్థుల మరణాలు, కర్ల రాజేష్ లాకప్ డెత్ ఘటనలపై ప్రభుత్వం స్పందించలేదని విమర్శించారు. అందుకే రేవంత్ రెడ్డిని "కర్కోటకుడు, నియంత సీఎం" అని పేర్కొంటున్నానని కవిత స్పష్టం చేశారు. రాష్ట్రంలోని మూడు ప్రధాన పార్టీలు కుటుంబ పాలన, అవినీతి, బంధుప్రీతితో నిండిపోయాయని ఆరోపించారు. కాంగ్రెస్ లక్ష్యం రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే అయితే, బీఆర్ఎస్ లక్ష్యం కుటుంబ వారసత్వ పాలన కొనసాగించడమని అన్నారు. బీజేపీ సామాజిక న్యాయాన్ని ఖతం చేయడమే అజెండాగా పెట్టుకుందని విమర్శించారు. ఈ మూడు పార్టీలపై నిరంతర పోరాటానికి టీఆర్ఎస్ సిద్ధంగా ఉందని పిలుపునిచ్చారు.

### "కేసీఆర్ పాలనలో దారి తప్పిన తెలంగాణ"

తెలంగాణ ఏర్పాటుకు తర్వాత బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం దారి తప్పిందని కవిత విమర్శించారు. ప్రజల ఆశలు నెరవేరలేదని, సామాజిక తెలంగాణ లక్ష్యం పూర్తిగా విఫలమైందన్నారు. రైతులు, దళితులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వ్యక్తిగత స్వేచ్ఛ కూడా దెబ్బతిందని పేర్కొన్నారు. ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాలకు న్యాయం జరగలేదని, వారికి సరైన గుర్తింపు ఇవ్వలేదని అన్నారు. బీఆర్ఎస్ తన ఆత్మను కోల్పోయిందని, అందుకే కొత్తగా తెలంగాణ రాష్ట్ర సేనను ఏర్పాటు చేశామని స్పష్టం చేశారు.

### "ఆత్మలేని మరబొమ్మగా మారిన కేసీఆర్"

కేసీఆర్‌పై కవిత తీవ్ర వ్యాఖ్యలు చేశారు. "ఆనాటి కేసీఆర్, నేటి కేసీఆర్ వేరు" అని పేర్కొన్నారు. గతంలో ప్రజల సమస్యలపై స్పందించిన కేసీఆర్, ఇప్పుడు బయటకు రావడం లేదని విమర్శించారు. వెలుగుమట్లలో ఇళ్ల కూల్చివేతలు, ప్రమాదాలు జరిగినా స్పందించలేదని, అధికారం వచ్చిన తర్వాత మమకారం తగ్గిందా అని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో అవినీతి ఆరోపణలు చేసినందుకు తనను పార్టీ నుంచి సస్పెండ్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్లలో భారీ ఖర్చులు చేసినప్పటికీ నీటి సమస్య పూర్తిగా పరిష్కరించలేదని, ప్రజల సమస్యలపై దృష్టి పెట్టకుండా జాతీయ రాజకీయాలపై దృష్టి పెట్టారని విమర్శించారు.

### "సామాజిక న్యాయానికి బీజేపీ వ్యతిరేకం"

బీజేపీ సామాజిక న్యాయానికి వ్యతిరేకమని కవిత ఆరోపించారు. తెలంగాణ ప్రయోజనాలపై ఆ పార్టీ స్పందించడం లేదని విమర్శించారు. పోలవరం ప్రాజెక్ట్ కారణంగా మునిగే గ్రామాలను తెలంగాణలో కలపాలని డిమాండ్ చేశారు. మహిళా బిల్లు, కుల గణన, బీసీ హక్కులపై బీజేపీ నిర్లక్ష్యం చూపుతోందని, పేదల ఉపాధి హామీ పథకాలను బలహీనపరుస్తోందని విమర్శించారు.









# ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం....

- **మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి....**
- **ప్రతి గ్రామంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికను సమర్ధవంతంగా అమలు చేయాలి**
- **ప్రజల వద్దకే వెళ్లి సమస్యలు పరిష్కరించడం మంచి పరిపాలనకు నిదర్శనం**
- **ప్రజాదర్బార్‌లో సమస్యలు స్వీకరించి త్వరితగతిన పరిష్కారం**



**ఖమ్మం బ్యూరో,ఏప్రిల్ 25,(డీడీ 9 వార్త):**

ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. శనివారం నేలకొండపల్లి మండలం రాయిగూడెం గ్రామంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ప్రజాదర్బార్‌లో సిపి సునీల్ దత్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి.శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి మంత్రి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం గత రెండేళ్లకు పైగా కాలంగా ప్రజలకు మేలు చేయాలనే సంకల్పంతో అనేక కార్యక్రమాలు చేపడుతున్నదని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికను అధికారులు సమర్ధవంతంగా అమలు చేస్తున్నారని చెప్పారు. గతంలో ప్రజలు అధికారుల చుట్టూ తిరిగే వారని, ప్రస్తుతం ఇందిరమ్మ పాలనలో అధికారులు ప్రజల వద్దకే వెళ్లి సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసమే ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. రాజకీయాలు ఎన్నికల వరకు మాత్రమే పరిమితమని, అనంతరం ప్రజలకు సేవ చేయడమే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులపై పారదర్శకంగా వివరాలు తెలియజేస్తూ పాలన కొనసాగిస్తున్నామని చెప్పారు. ప్రజా దర్బార్ లో వచ్చిన ఫిర్యాదులను వారం, నెల, మూడు నెలల వ్యవధిలో పరిష్కరించేలా ప్రణాళిక రూపొందించి చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. ఏప్రిల్ 27 నుంచి ప్రతి ఉమ్మడి జిల్లా పరిధి లో ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి రెవెన్యూ, హౌజింగ్ శాఖల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక సమావేశాలు నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు.వేసవి కాలంలో త్రాగునీరు, విద్యుత్ సమస్యల నివారణకు చర్యలు తీసుకున్నామని, ప్రతి గ్రామంలోని సమస్యలనుపరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. న్యాయమైన ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతామని మంత్రి భరోసా ఇచ్చారు. ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ మంత్రి తుమ్మల వివిధ శాఖల అధికారులు ఒకే వేదికపై ప్రజల ఫిర్యాదులు స్వీకరించి వాటి పరిష్కారంపై చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ప్రజలకు భరోసా కల్పించే విధంగా ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.పెండింగ్‌లో ఉన్న సమస్యలను గ్రామ వారీగా గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు చేపడుతున్నా మని అన్నారు. ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు పరిష్కరించడం మంచి పరిపాలనకు నిదర్శనమని పేర్కొన్నారు. రాయిగూడెం, అజయ్‌తండా, చెరువు మాదారం, మంగాపురం తండా, అప్పల నరసింహపురం, బుద్ధారం, కట్టుకాచారం, కొంగర, రాజారాంపేట, భైరవునిపల్లి గ్రామ పంచాయతీలకు చెందిన ప్రజలతో మంత్రి ముఖాముఖి భేటీ అయ్యారు. ప్రజాదర్బార్ లో సమస్యలువింటూ అర్జీలు స్వీకరించారు.అనంతరం మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో ప్రభుత్వాన్ని ప్రజల దగ్గరికి తీసుకెళ్తున్నామని తెలిపారు. మండలాన్ని మూడు క్లస్టర్లుగా విభజించి, క్లస్టర్‌లో ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నామని చెప్పారు. క్లస్టర్ సమావేశాల్లో ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొని ప్రజల సమస్యలను అదే చోట పరిష్కరిస్తున్నట్లు వివరించారు. ఇందిరమ్మ ఇండ్లు, భూ సమస్యలు, పెండింగ్ పెన్షన్లు, తదితర అంశాలను గుర్తించి పరిష్కరిస్తున్నామని తెలిపారు. ప్రజల వద్దకే వెళ్లి సమస్యలు పరిష్కరించడం ప్రభుత్వ ధ్యేయమని, గత ప్రభుత్వం 10 సంవత్సరాల్లో ఇళ్లులు ఇవ్వలేదని, తమ ప్రభుత్వం తొలి దశలో 4.5 లక్షల ఇళ్లను మంజూరు చేసిందని, త్వరలో మరొక దశ ఇళ్లు మంజూరు చేయనున్నామని పేర్కొన్నారు. భూభారతి ద్వారా అనేక భూ సమస్యలు పరిష్కరించామని, మిగిలిన సాదాబైనామా సమస్యలను కూడా పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వి. సీతారాములు, మండల ప్రత్యేక అధికారి, వివిధ శాఖల ఉన్నతాధికారుకు, జిల్లా అధికారులు, ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ రాంప్రసాద్, ఎంపీడీఓ, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, పాల్గొన్నారు.

# పర్యాటక , పుణ్యక్షేత్రాల అభివృద్ధికి నిధులు కేటాయించండి

**డిడి9వార్త / పెద్దపల్లి ఏప్రిల్ 26:**

పెద్దపల్లి జిల్లాలోని రామగిరిఖిల్లా,ధూళికట్ట బౌద్ధ స్తూపం, సబ్బితం జలపాతం, ఓదెల మల్లన్న దేవాలయం, రాముని గుండాల వంటి పర్యా టక, పుణ్యక్షేత్రా లను అభివృద్ధి చేసేలా నిధులు కేటాయించాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ని కలిసి వినతి పత్రం అందజేసిన ఆకుల స్వామి వివేక్ పటేల్ జాతీయ బీసీ సంఘం నేషనల్ కోఆర్డినేటర్, సామాజిక ఉద్యమకారుడు శనివారం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ నివాసంలో కేంద్రమంత్రిని మర్యాదపూర్వకంగా శాలువాతో సత్కరించి పర్యా టకాభివృద్ధికి నోచుకొని పెద్దపల్లికి ప్రత్యేక పర్యాటక ప్యాకేజీ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.కేంద్ర హోం శాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ పెద్దపల్లి జిల్లాలో పర్యాటక అభివృద్ధి పరిశీలిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.



# రామప్పను సందర్శించిన దూరదర్శన్ డైరెక్టర్ జనరల్

**డీ డీ 9 వార్త, ములుగు :**

మండలంలోని పాలంపేట గ్రామంలో గల రామప్ప దేవాలయం ను శనివారం దూరదర్శన్ డైరెక్ట టీవీర్ జనరల్ ఇంజనీర్ (DDGE, డీల్లి) అభిషేక్ అగర్వాల్ సందర్శించారు. ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్ లు గారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయ మండపంలో వారిని ఈవో ఇమ్మడి భాస్కర్ శాలువాలతో సన్మానించారు. ఆలయ చరిత్ర శిల్పకళ ప్రాముఖ్యత గురించి టూరిజం గైడ్ గోరంట్ల విజయకుమార్ వివరించారు అనంతరం రామప్ప చెరువును సందర్శించి బోటింగ్ చేశారు. వారి వెంట హైదరాబాద్ దూరదర్శన్ డైరెక్టర్ వెంకటరమణ, వి. రమణ, దేవదాయ, పురావస్తు, టూరిజం శాఖల సిబ్బంది, టూరిస్ట్ పోలీసులు ఉన్నారు.





# పేద ఆడబిడ్డ పెళ్లికి అండగా ఏగోలపు కుమార్ గౌడ్ చారిటబుల్ ట్రస్టు

**డిడి9వార్త / పెద్దపల్లి ఏప్రిల్ 26:**

జూలపల్లి మండలం తెలుకుంట గ్రామంలో నివాసముంటున్న పేద కుటుంబానికి చెందిన *అడ్డగుంట స్వరూప రాజు గౌడ్ గార్ల కూతురు అధ్యశ్రీ వివాహానికి ఏగోలపు కుమార్ గౌడ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ట్రస్టు అధ్యక్షుడు ఏగోలపు సదయ్య గౌడ్ బియ్యం మరియు పెళ్ళి కూతురు అధ్యశ్రీ కి పెళ్ళీ చీర అందివ్వడం జరిగింది. ట్రస్టు అధ్యక్షుడు ఏగోలపు సదయ్య గౌడ్ మాట్లాడుతూ గత 22 సంవత్సరాల నుండి ఇప్పటి వరకు పెద్దపల్లి నియోజకవర్గంలోని నిరుపేద కుటుంబాలకు పలు సేవకార్యక్రమాలు చేస్తున్న అన్నారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాంపల్లి సంపత్, నాగులపల్లి సర్పంచ్ పొలవేణి వీరన్న యాదవ్,అడ్డగుంట చంద్రయ్య గౌడ్,ధర్మరాజు గౌడ్,మడ్డి శ్రీనివాస్,బొంగోని విజయ్,పంజాల శరత్,మొగురం శ్రావణ్,అమిరిశెట్టి శ్రీనివాస్, సత్తయ్య, కాల్వ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# తోట్ల తిరుపతి యాదవ్‌ను కలిసిన దేవస్థానం డైరెక్టర్లు

- **శాలువాతో సన్మానం – నూతన బాధ్యతలపై శుభాకాంక్షలు తెలిపిన తిరుపతి యాదవ్**

**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 25 (డిడి9 వార్త):**

ఇటీవల నియామకమైన కమాన్‌పూర్ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ ఆదివారాహ స్వామి దేవస్థానం నూతన డైరెక్టర్లు బుస శ్రీనివాస్, పిల్లి రాజు, చాట్ల రాయమల్లు, తీగల రాజయ్య ఈ రోజు రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలోని మంథని బ్లాక్ కాంగ్రెస్ కార్యాలయంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా డైరెక్టర్లు ఆయనకు శాలువా కప్పి సన్మానించారు. అనంతరం తిరుపతి యాదవ్ నూతన డైరెక్టర్లకు శుభాకాంక్షలు తెలియజేసి, వారి పదవీకాలంలో దేవస్థానం అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో కమాన్‌పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్.ఎస్. అన్వర్, కమాన్‌పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, పిల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## ఆలయ ఫౌండేషన్ చొరవతో షేక్ ముజీబ్ కి ఉచితంగా కృత్రిమ కాళ్ళు డొనేషన్



**డిడి9వార్త / రామగుండం ఏప్రిల్ 26:**

స్థానిక గోదావరిఖని ఫైవ్ ఇంక్లైన్ కు చెందిన షేక్ ముజీబ్ మీ సేవలో ఆపరేటర్ గా పని చేస్తూ ప్రమాదవశాత్తు తన ఎడమ కలు కూలిపోగా కృత్రిమ కాలు కోసం ఆలయ ఫౌండేషన్ సభ్యులు కీర్తి నాగార్జున (డి వై సి ఈ ఓ, ఆలయ ఫౌండేషన్) మరియు అక్రం ను సంప్రదించగా ఫౌండేషన్ మార్గదర్శకులు పరికిపండ్ల నరహరి ఐఏఎస్ చొరవతో హైదరాబాద్ భగవాన్ మహావీర్ ట్రస్ట సహకారంతో బాధితులకు ఉచితంగా కృత్రిమ కాళ్ళు అమర్చడం జరిగినది.

ఈ సహాయం చేసిన నరహరి సార్ కు బాధితుడు కృతజ్ఞతలు తెలిపారు.





## అంగన్వాడీలో ఘనంగా అన్నప్రాసన వేడుకలు

- **పాల్గొన్న బోనకల్ సర్పంచ్ ,ఉప సర్పంచ్**

**బోనకల్,ఏప్రిల్ 25,(డీడీ9 వార్త):**

మధిర ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని బోనకల్ అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో సంయుక్తంగా అన్నప్రాసన వేడుకలు , ఈసీసీఈ డే కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బోనకల్ సర్పంచ్ జ్యోతి, ఉపసర్పంచ్ బానోతు కొండ హాజరై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రాసన, ఈసీసీఈ డే, అక్షరాభ్యాసం లాంటి పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ కొండ మాట్లాడుతూ తల్లిపాలు వలన సంపూర్ణ ఆరోగ్యంతో పాటు, శిశువుకు రోగ నిరోధక శక్తి పెరగాలంటే తల్లిపాలు తప్పక పట్టించాలని, డబ్బా పాలు ,పోత పాలు పట్టించడం వలన శిశువు ఎదుగుదల లోపంతో పాటు భవిష్యత్తులో అనారోగ్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషకాహారాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని చిన్నారుల తల్లిదండ్రులకు సూచించారు. తల్లీబిడ్డల శ్రేయస్సుకు పోషకాహార వినియోగం ఎంత అవసరమో వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి, అంగన్వాడీ టీచర్స్ రమాదేవి శిరీష, నాగమణి , రత్నకుమారి, అంగన్వాడి ఆయాలు,ఆశాలు పలువురు గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## భద్రాద్రి రామాలయంలో జీర్ణోద్ధరణ పనులు ప్రారంభం

- **వైభవంగా అంకురార్పణ.. పవిత్ర జలాలతో ప్రోక్షణ**
- **పాల్గొన్న చినజీయర్ స్వామి, వేద పండితులు**

**భద్రాచలం, ఏప్రిల్ 25 డిడి9 వార్త**

దక్షిణ అయోధ్యగా విరాజిల్లుతున్న భద్రాచలం శ్రీ సీతారామ చంద్రస్వామి వారి ఆలయ పునరుద్ధరణ దిశగా కీలక అడుగు పడింది. ఆలయ జీర్ణోద్ధరణ పనులకు శనివారం శాస్త్రోక్తంగా అంకురార్పణ చేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో వైదిక క్రతువులను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు.

**శాస్త్రోక్తంగా వైదిక కార్యక్రమాలు**

ఉదయం గోదావరి నది నుంచి పవిత్ర తీర్థబిందెను మంగళవాయిద్యాల నడుమ ఆలయానికి తీసుకొచ్చారు. ఆ పవిత్ర జలాలతో ఆలయ పరిసరాల్లో ప్రోక్షణ గావించి శుద్ధి చేశారు. అనంతరం అర్చక బృందం ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో విష్ణు సహస్రనామ పారాయణం నిర్వహించారు. జీర్ణోద్ధరణ పనులు నిర్విఘ్నంగా సాగాలని కోరుతూ విశ్వక్సేనార్చన చేశారు.

**రుత్విక్‌వరణం.. రక్షాబంధనం**

ఈ మహాత్కార్యంలో పాల్గొనే రుత్వికులకు ఆలయ అధికారులు, పండితులు 'రుత్విక్‌వరణం' నిర్వహించి, వారికి రక్షాబంధనం కట్టారు. ఈ క్రతువుతో జీర్ణోద్ధరణ పనుల్లో పాల్గొనే పండితులకు శాస్త్రోక్తమైన అర్హత లభిస్తుంది.

**పండితుల పర్యవేక్షణలో..**

త్రిదండి చినజీయర్ స్వామి, రామాలయ విశ్రాంత ప్రధాన అర్చకులు పొడిచేటి రామచంద్రాచార్యుల పర్యవేక్షణలో ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయి. రాష్ట్రంలోని వివిధ ప్రముఖ ఆలయాల నుంచి విచ్చేసిన పాంచరాత్రగమ పండితుల నుంచి జీర్ణోద్ధరణకు సంబంధించిన 'అనుజ్ఞ' తీసుకోనున్నారు.ఆలయ పునరుద్ధరణ పనులు ప్రారంభం కానుండటంతో భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.







## లిఫ్ట్ ఇరిగేషన్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**మణుగూరు. ఏప్రిల్ 25 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,అశ్వాపురం మండలం మారెళ్ళపాడు గ్రామంలో కొనసాగుతున్న లిఫ్ట్ ఇరిగేషన్ పనులను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం నాడు పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతిని అధికారులతో సమీక్షించి, పనులను నాణ్యతతో పాటు వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. రైతులకు సాగునీరు సమృద్ధిగా అందించేందుకు ఈ ప్రాజెక్ట్ ఎంతో కీలకమని పేర్కొంటూ, రైతుల సమస్యలను తెలుసుకుని పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ ప్రాజెక్ట్ పూర్తయిన తర్వాత ప్రాంతీయ వ్యవసాయాభివృద్ధికి దోహదపడుతుందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఓరుగంటి బిక్ష్మయ్య సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు, ఊసా అనిల్ కుమార్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి , సర్పంచ్ లు యేనిక ఉషారాణి, తెల్లం నాగమణి, మచ్చా నరసింహ రావు, సబ్కా పిచ్చయ్య, నాయకులు మాదినేని రాంబాబు, తుక్కాని మధుసూదన్ రెడ్డి, లంకమల్ల కొండలరావు, తూము వీరరాఘవులు, బరాజు సంపత్ కుమార్, బేతం రామకృష్ణ, బచ్చు వెంకటరమణ, Md. షర్ఫుద్దీన్, యేనిక రవి, సోడే వెంకటేశ్వర్లు, గొల్లపల్లి నరేష్, వేముల విజయ్, రావులపల్లి వెంకటనర్సయ్య, నూకల సంపత్, గుండ్రెడ్డి శ్రీనివాసరెడ్డి, కోలా శశికాంత్ పాల్గొన్నారు.

## ఎలాంటి షరతులు లేకుండా ప్రతి కార్మికుడికి లెదర్ షూస్ అందించాలి..

- **మణుగూరు ఏరియా టి బి జి కె ఎస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి..**




**మణుగూరు. ఏప్రిల్ 25 (డి డి 9వార్త)**

భద్రాద్రి జిల్లా, మణుగూరు సింగరేణి. నిర్దేశించిన ఉత్పత్తి ఉత్పాదకత లక్ష్యాల సాధన కోసం రేయింబవళ్లు కష్టపడి పనిచేసే ప్రతి కార్మికుడికి మైనింగ్ లెదర్ షూస్ అందించాలని మణుగూరు ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి వేంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ప్రకాశం ఖని ఓపెన్ కాస్ట్ 2 నందు పని చేసే కార్మికులకు ఏడాదికి ఒకసారి మైనింగ్ లెదర్ షూస్, ఆరు నెలలకు ఒకసారి క్లాత్ మైనింగ్ షూస్ అందించడం జరుగుతుందని, ఈ ఏడాది మైనింగ్ లెదర్ షూస్ సప్లై కార్మికులు సంఖ్య కు అనుగుణంగా రాకపోవడంతో గని అధికారులు, కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. షూస్ ఇవ్వాలంటే మస్టర్ ల ప్రతిపాదన పెట్టడం సరికాదని ఆయన అన్నారు. ప్రకాశం ఖని ఓపెన్ కాస్ట్ 2 కార్మికులు సుమారు 1000 మంది కార్మికులు ఉంటే కొండాపురం భూగర్భ గని పేరిట ఉండి డిప్యూటెషన్ పై పని చేసే వారు సుమారు 270 వరకు ఉన్నారని మొత్తంగా సుమారు 1270 మంది కార్మికులు విధులు నిర్వహిస్తుంటే 800 లెదర్ షూస్ మాత్రమే రావడం వల్ల కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. గడిచిన 06 నెలల క్రితం క్లాత్ షూస్ కార్మికులకు అందించిన యాజమాన్యం సాక్స్ లు ఇవ్వలేదని నేడు సరిపడా షూస్ సరఫరా చేయకపోవడం సరైన విధానం కాదని ఆయన పేర్కొన్నారు. నిబంధనలు పెట్టడం సరికాదని తెలిపారు.గని నందు పని చేసే ప్రతి కార్మికుడికి షూస్ ఇవ్వకపోవడం వల్ల ఇండస్ట్రియల్ రిలేషన్స్ దెబ్బతిని సంస్థ నష్టపోయే ప్రమాదం ఉందని కార్మిక రక్షణ, సంస్థ ప్రగతి దృష్టిలో ఉంచుకొని ప్రతి కార్మికుడికి షూస్ అందించాలని ఆయన తెలిపారు. షూస్ సప్లై లో మస్టర్ ల ప్రతిపాదన విరమించుకోవాలని ఆయన ఈ సందర్భంగా తెలియచేశారు.







### మణుగూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా
# చంద్రకాని గురుకృష్ణ ప్రమాణ స్వీకారం..

- **న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి, కోర్టు అభివృద్ధికి కృషి చేస్తానని వెల్లడి.**

**మణుగూరు.ఏప్రిల్ 25 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,పినపాక నియోజకవర్గం, మణుగూరు కోర్ట్ ప్రాంగణంలో ఇటీవల జరిగిన బార్ అసోసియేషన్ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలుపొందిన చంద్రకాని గురుకృష్ణ అధ్యక్షులు గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం రాత్రి మణుగూరు కోర్ట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రమాణ స్వీకార కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా బాధ్యతలు చేపడుతున్న గురు కృష్ణ ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిధిగా కోర్ట్ మేజిస్ట్రేట్ కంభంపాటి సూదిరెడ్డి హాజరై నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మరియు కార్యవర్గ సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. న్యాయవాదులు,న్యాయ వ్యవస్థకు మూల స్తంభాలుగా నిలుస్తారని అని అన్నారు. అలాగే న్యాయం ప్రతి పౌరునికి చేరేలా కృషి చేయాలనీ సూచించారు.నిజాయితీ నిబద్ధత, వృత్తి పరమైన విలువలను పాటిస్తూ సేవ చేయడం ప్రతి ఒక్క న్యాయవాది బాధ్యత అని అన్నారు.ఈ సందర్భంగా నూతన బార్ అసోసియేషన్ అధ్యక్షులు గా ఎన్నికైన చంద్రకాని గురు కృష్ణ మాట్లాడుతూ... నన్ను ఎన్నుకున్న మీ అందరికీ పేరు పేరున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ, మీ అందరి సలహాలు, సూచనలతో కోర్ట్ అభివృద్ధికి, న్యాయవాదుల అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం, కొత్తగూడెం బార్ అసోసియేషన్ ప్రముఖులు, మణుగూరు కోర్ట్ న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు, సీనియర్ న్యాయవాదులు, మణుగూరు పట్టణ ప్రముఖులతో పాటు అశ్వాపురం మండలానికి చెందిన వ్యాపార వేత్తలు, శివకామేశ్వరి గ్రూప్స్ డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వరరావు, హెవీ వాటర్ ప్లాంట్ యూనియన్ నాయుకులు కూరపాటి శ్రీనివాస రావు, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయుకులు కందుల కృష్ణార్జున్ రావు దుర్గా భవాని దంపతులు, మేకల నవీన్,వారితో పాటు ముత్తబోయిన వెంకటేశ్వర్లు, కందుల దుర్గా ప్రసాద్ దంపతులు, పలువురు వచ్చి గురు కృష్ణ ను అభినందించి శాలువాలతో సత్కరించారు.

# ధాన్యం (తరుగు) కటింగ్ పై పసర లో అఖిలపక్ష రైతు కమిటీ సమావేశం

- **28, తేదీ పసర గ్రామంలో జాతీయ రహదారిపై భారీ రాస్తారోకో ర్యాలీ**
- **మండల అఖిలపక్ష రైతు కమిటీ**



**గోవిందరావుపేట, ఏప్రిల్ 25( డి డి 9 వార్త)**

మండలంలోని ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో (తరుగు) కటింగ్ ల తో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని మండల అఖిలపక్షం రైతు కమిటీ సభ్యులు ఆరోపించారు. శనివారం మండలంలోని పసర గ్రామపంచాయతీ కార్యాలయంలో మండల అఖిలపక్ష రైతు కమిటీ నాయకుల సమావేశం జరిగింది. ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కాంటా ముందే రైతులతో కటింగు తరుగు విషయంలో అంగీకార పత్రాన్ని తీసుకొని ధాన్యం కాంటాలు వేస్తున్నారంటే నిర్వాహకులు మిల్లర్ల వద్ద ఎంతగా దిగజారారో అర్థమయిపోతుందని అన్నారు. కింటాకు 4 నుండి 8 కిలోల వరకు తరుగు పేరుతో కోత విధించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ విషయంలో స్థానిక మంత్రి జోక్యం చేసుకొని వెంటనే మిల్లర్లతో సమావేశం ఏర్పాటు చేసి తరుగు విషయంలో కఠిన నిర్ణయాలు తీసుకొని రైతులకు మేలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. ధాన్యం తరుగు కటింగుల విషయమై ఈ నెల 28 మంగళవారం మండలంలోని పసర గ్రామంలో జాతీయ రహదారిపై భారీ రాస్తారోకో ర్యాలీ నిర్వహిస్తున్నామని న్యాయం కోసం పోరాడుదామని రైతులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు ముందుగానే తరుగుతో మాకు సంబంధం లేదు అంటేనే ధాన్యం కాంటాలు వేస్తామని మిల్లర్ తో రైతులే మాట్లాడుకోవాలని చెప్పడం రైతులను మోసం చేయడమే అవుతుందని అన్నారు. ధాన్యం కాంటాలు 40 కిలోలు బస్తాకు బదులు బస్తా పెట్టి కాటా వేయాల్సి ఉండగా 41 కిలో పైనే వేస్తున్నారని, లోడు చేసిన బస్తాల కంటే అధిక బస్తాలు లోడు వేస్తున్నట్లు ట్రక్ సీట్ రాయడం వల్ల రైతులు నష్టపోతున్నామని పలువురు రైతులు కమిటీ దృష్టికి తేవడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ సుడి శ్రీనివాస్ రెడ్డి, ఏనుగు రవీందర్ రెడ్డి, గుండు రామస్వామి, తక్కలపల్లి దేవేందర్ రావు, పొదిళ్ల చిట్టిబాబు, గోల్యాల నర్సిరెడ్డి, లకావత్ నరసింహా నాయక్, కొత్త సుధాకర్ రెడ్డి, మెరుగు సత్యనారాయణ, మద్దినేని తేజ రాజు, లకావత్ చందులాల్,సంజీవరెడ్డి, బుర్ర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ..

**ఏప్రిల్ 25 డిడి 9 వార్త వెంకటాపురం.**

ఏప్రిల్ 25 ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ఎదిర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమంలో భాగంగా వైద్యాధికారి ఆసిస్ ఆధ్వర్యంలో గ్రామస్తులు మరియు వైద్య సిబ్బందితో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు మలేరియా వ్యాధి గురించి అవగాహన కల్పించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, పుట్టకొండ నివారణ చర్యలు తీసుకోవడం, దోమల కాట్ల నుంచి రక్షణ పొందడం వంటి అంశాలను వివరించారు. ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించి నిల్వనీటిని తొలగించాలని సూచించారు. మలేరియా నిర్మూలన మన అందరి సహకారంతోనే సాధ్యమని వైద్యాధికారి తెలిపారు.



ఈ ర్యాలీలో వైద్యాధికారితో పాటు ఆరోగ్య కేంద్రం సిబ్బంది కోటిరెడ్డి, ప్రవీణ్, రాజేష్, మోహన్ కృష్ణ, భూపతిరావు, స్వాతి, ఆశ కార్యకర్తలు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు .

# ఘోర రోడ్డు ప్రమాదం ...
# లారీ-కారు ఢీ..

- **తీవ్ర గాయాలు ... పలువురి పరిస్థితి విషమం**



**బోనకల్,ఏప్రిల్ 25,(డీడీ9 వార్త):**

బోనకల్ మండలంలో విషాదం చోటుచేసుకుంది. శనివారం లారీ,కారు ఢీకొన్న ఘటనలో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డాడు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గాయపడ్డవారు గుంటూరు జిల్లాకి చెందిన వాసులుగా గుర్తించారు,వీరు సేవెంత్ డే అడ్వాంటిస్ట్ చర్చ్ లో పరిచర్య చేస్తున్నారు,అందులో భాగంగా ఉదయం గుంటూరు నుంచి ఖమ్మం వచ్చి పరిచర్య ముగించుకొని ఇంటికి వెళుతున్న సమయంలో మండల కేంద్రంలోని ఎన్ఎస్పి కెనాల్ దగ్గర్లో వైరాజగ్గయ్యపేట ప్రధాన రహదారి పై కారులారీ ఢీకొని ప్రమాదం చోటు చేసుకున్నట్లు తెలిపారు,వీరిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది, స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# మలేరియా నియంత్రణకు గ్రామ సభ – కుసుంబాయి తండాలో అవగాహన కార్యక్రమాలు

**జనగామ ఏప్రిల్ 25(డిడి 9వార్త ) బ్యూరో**

నిల్వ నీటిపై కట్టడి, పరిశుభ్రతపై దృష్టి పెట్టాలని సర్పంచ్ పిలుపు

వివరాలు:

జాతీయ మలేరియా దినోత్సవం సందర్భంగా మండలంలోని కుసుంబాయి తండా గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామసభను సర్పంచ్ కొర్ర స్వరూప రాజేందర్ నాయక్ అధ్యక్షతన నిర్వహించారు.

సభలో సర్పంచ్ మాట్లాడుతూ మలేరియా దోమల ద్వారా వ్యాపించే అంటువ్యాధి కావడంతో గ్రామంలో ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవడం అత్యంత అవసరమని తెలిపారు. ఇంటి పరిసరాల పరిశుభ్రత, చెత్త నిర్వహణ, రాత్రి వేళ దోమల నివారణ చర్యలు పాటించడం ద్వారా వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చని సూచించారు.

అనంతరం గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. రామన్నగూడెం ప్రాంతంలో నిల్వ నీరు తొలగించే చర్యలు చేపట్టి, మురికి ప్రదేశాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లి ప్రజలకు ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు.

కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.





## ప్రతిభకు ప్రతిష్ఠాత్మక గౌరవం – కూరాకుల ధనశ్రీకి "టాలెంట్ అవార్డు"

- నాట్యరంగంలో ప్రతిభకు గుర్తింపు... "నాట్య రత్న"గా సత్కారం

గోవిందరావుపేట,ఏప్రిల్ 25(డిడి 9 వార్త)

హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో పస్రా గ్రామానికి చెందిన కూరాకుల సమ్మయ్య, కూతురు కూరాకుల ధనశ్రీకి "హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్" సంస్థ ఆధ్వర్యంలో ప్రతిష్ఠాత్మక "టాలెంట్ అవార్డు - 2026" ప్రదానం చేశారు. నాట్యరంగంలో ఆమె చూపిన విశిష్ట ప్రతిభ, అంకితభావం, సేవలను గుర్తించి ఈ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా ధనశ్రీకి "నాట్యరత్న" బిరుదును కూడా ప్రదానం చేయడం విశేషం. కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొని, ధనశ్రీ ప్రతిభను కొనియాడుతూ అభినందనలు తెలిపారు. కళారంగంలో ఆమె సాధించిన విజయాలు యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. ఈ అవార్డు అందుకోవడం తనకు గర్వకారణమని, భవిష్యత్తులో ఇంకా మంచి ప్రదర్శనలు ఇవ్వడానికి కృషి చేస్తానని ధనశ్రీ తెలిపారు.





## రాయపర్తిలో రైతుల సమస్యలపై ఎర్రబెల్లి పోరాటం

- బస్తాలు లారీలు లేక రైతుల ఇబ్బందులు – రాయపర్తిలో ధర్నా

పాలకుర్తి ఏప్రిల్ 25(డిడి 9 వార్త)

పాలకుర్తి నియోజకవర్గం రాయపర్తి మండలంలో మొక్కజొన్న కొనుగోళ్లు సరిగా జరగక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు బస్తాల కొరత, లారీలు అందుబాటులో లేకపోవడం వల్ల కొనుగోళ్లు నిలిచిపోయి, మండుటెండలో రైతులు రోజులు తరబడి వేచి చూస్తున్నారు ఈ నేపథ్యంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు రాయపర్తి శివారులోని



కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతుల సమస్యలను తెలుసుకున్నారు అనంతరం రైతుల విన్నపం మేరకు వరంగల్-ఖమ్మం జాతీయ రహదారిపై రైతులు, పార్టీ నాయకులతో కలిసి ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో మొక్కజొన్న కొనుగోళ్లపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. మద్దతు ధర రూ.2400 ఉండగా రైతులు రూ.1600-1800కి అమ్ముకోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు లారీలు, బస్తాల కొరత కారణంగా రైతులు పక్క రాష్ట్రాలకు వెళ్లి తక్కువ ధరకే అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం నిలబెట్టుకోవడం లేదని, రైతులకు కరెంట్, రైతుబంధు, బోనస్ వంటి సదుపాయాలు అందడం లేదని విమర్శించారు మొక్కజొన్న కొనుగోళ్లు వెంటనే వేగవంతం చేసి, బస్తాలు మరియు లారీలు సమకూర్చి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు



## కల్లుగీత కార్మికులకు సేఫ్టీ కిట్ల వినియోగంపై అవగాహన – శిక్షణ కార్యక్రమం

- ప్రభుత్వ రక్షణ కిట్లు తప్పనిసరిగా వినియోగించుకోవాలి: బుర్ర శ్రీనివాస్ గౌడ్

గోవిందరావుపేట,ఏప్రిల్ 25(డి డి 9 వార్త)

పస్రా గ్రామంలో శనివారం కల్లు గీత కార్మికులకు సేఫ్టీమోకుల (కాటమయ్య రక్షణ కిట్లు) వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సేఫ్టీ మోకుల ట్రైనింగ్ జిల్లా కోఆర్డినేటర్, కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, జిల్లాలో ఇప్పటివరకు 300 మంది గీత కార్మికులకు ప్రభుత్వం కాటమయ్య రక్షణ కిట్లు అందజేసిందని, మరో 100 కిట్లు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.కల్లుగీత కార్మిక సంఘం పోరాటాల ఫలితంగానే ప్రభుత్వం ఈ రక్షణ కిట్లను అందజేసిందని, ఒక్కో కిట్ ధర సుమారు రూ.12,000 ఉండగా బీసీ కార్పొరేషన్ ద్వారా ఉచితంగా కార్మికులకు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. వృత్తిలో భాగంగా ప్రతి గీత కార్మికుడు ఈ కిట్లను తప్పనిసరిగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రమాదం జరిగిన తరువాత ఇబ్బందులు పడే బదులు ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవడం అవసరమని, ప్రభుత్వం ఇచ్చిన రక్షణ కిట్లను ఉపయోగించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని ఆయన అన్నారు.

అలాగే ఏజెన్సీ పేరుతో రద్దయిన గీత కార్మికులను కూడా గుర్తించి వారికి కాటమయ్య రక్షణ కిట్లు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఈ కార్యక్రమంలో పస్రా రాంపూర్ సొసైటీ అధ్యక్షులు జక్కు రాజు గౌడ్, జక్కు మొగిలి గౌడ్, కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, పూజారి నర్సయ్య గౌడ్, జక్కు రవి గౌడ్, మెరుగు సుధాకర్ గౌడ్, చిదురాల దుర్గ ప్రసాద్ గౌడ్, దొనికెల మల్లికార్జున్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న ట్రాఫిక్ కానిస్టేబుల్

- పోగొట్టుకున్న పర్సును యజమానికి అందజేత
- "ప్రశంసలజల్లు కురిపిస్తున్న నెటిజన్లు*

రాజేంద్రనగర్ ఏప్రిల్ 25 డిడి 9 వార్త

విధుల్లో అప్రమత్తత, నిజాయితీ ఎంత ముఖ్యమో మరోసారి నిరూపిస్తూ ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది ఆదర్శంగా నిలిచారు.బండ్లగూడ జాగీర్ ట్రాఫిక్ సిగ్నల్ వద్ద శుక్రవారం హెచ్‌జీ1532 రవి నాయక్ విధులు నిర్వర్తిస్తూ ఉండగా, ఓ వ్యక్తి అజాగ్రత్తగా తన పర్సును కింద పడేసుకుని వెళ్లిపోయాడు.అది గమనించిన రవి నాయక్ వెంటనే స్పందించి పర్సును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం పర్సును పరిశీలించగా అందులో సుమారు రూ.7,000 నగదు, ఒరిజినల్ డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్ (ఆర్‌సీ), ఏటీఎం కార్డు వంటి ముఖ్యమైన పత్రాలు ఉన్నట్లు గుర్తించారు. ఈ పత్రాలు పోగొట్టుకుంటే యజమానికి ఇబ్బందులు కలగవచ్చని భావించిన ఆయన వెంటనే యజమానిని గుర్తించే చర్యలు చేపట్టారు.



పర్సులో ఉన్న వివరాల ఆధారంగా యజమాని సమాచారాన్ని సేకరించి, మహబూబ్ అనే వ్యక్తిని గుర్తించి అతనికి సమాచారం అందించారు . అనంతరం అతనిని పిలిపించి పర్సును తిరిగి అందజేశారు.తన విలువైన పత్రాలు,నగదు తిరిగి లభించడంతో మహబూబ్ ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి కృతజ్ఞత తెలిపారు.ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది చూపిన ఈ నిజాయితీ,బాధ్యతాయుత సేవ పట్ల నెటిజన్లు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు.ప్రజల ఆస్తులను కాపాడటంలో కూడా పోలీసులు చూపుతున్న నిబద్ధతకు ఇది నిదర్శనమని వారు అంటున్నారు.

## జాగీర్‌లో నేడు హిందూ సమ్మేళనం

- రూ.2.11 లక్షల విరాళం అందజేసిన
- మాజీ ఉప సర్పంచ్ నీరుడు శేఖర్ ముదిరాజ్

రాజేంద్రనగర్ ఏప్రిల్ 25 డిడి 9 వార్త



బండ్లగూడ జాగీర్‌లో నేడు సాయంత్రం నిర్వహించనున్న హిందూ సమ్మేళనం కార్యక్రమానికి నిర్వాహకులు విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నారు.హిందూ సమాజ ఐక్యతను బలోపేతం చేయడం,భారతీయ సంస్కృతి-సంప్రదాయాల పరిరక్షణ ప్రధాన లక్ష్యంగా ఈ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఇప్పటికే బండ్లగూడ జాగీర్ మున్సిపాలిటీ పరిధిలోని పలు కాలనీలలో ప్రచార కార్యక్రమాలు చేపట్టి,ప్రతి హిందూ బంధువు కుటుంబ సమేతంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు పిలుపునిస్తున్నారు.ఈ నేపథ్యంలో హిందూ సమ్మేళనం కమిటీ సభ్యులు కిస్మత్‌పూర్ మాజీ ఉపసర్పంచ్ నీరుడు శేఖర్ ముదిరాజ్‌ను ఆహ్వానించగా, ఆయన స్పందిస్తూ కార్యక్రమ నిర్వహణకు తన వంతు సహకారంగా రూ.2,11,000 విరాళం అందజేశారు.ఈ ఆర్థిక సహాయం సమ్మేళనం విజయవంతానికి తోడ్పడుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా కమిటీ సభ్యులు శేఖర్ ముదిరాజ్ సేవా భావాన్ని అభినందిస్తూ, సమాజంపై ఆయనకున్న నిబద్ధత ప్రశంసనీయమని తెలిపారు.ఆయన అందించిన సహకారం ఇతరులకు కూడా ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, శేఖర్ ముదిరాజ్ మాట్లాడుతూ..హిందూ సమాజ ఐక్యత కోసం ఇలాంటి సమ్మేళనాలు అవసరమని అన్నారు.మన సంస్కృతి,సంప్రదాయాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని,ఈ కార్యక్రమం సమాజంలో చైతన్యం పెంపొందించే వేదికగా నిలవాలని ఆకాంక్షించారు.జాగీర్ పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# తెలంగాణ భవిష్యత్తులో 'హార్టికల్చర్ హబ్'గా ఎదుగుతుంది

- ఉద్యాన వర్సిటీ వైస్ ఛాన్స్లర్ డాక్టర్ డి.రాజి రెడ్డి



**రాజేంద్రనగర్ ఏప్రిల్ 25 డిడి 9 వార్త**

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అనుకూల వాతావరణం, అపారమైన వనరుల నేపథ్యంలో భవిష్యత్తులో రాష్ట్రం 'హార్టికల్చర్ హబ్'గా ఎదిగేందుకు పుష్కలమైన అవకాశాలు ఉన్నాయని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్లర్ డాక్టర్ డి.రాజి రెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ ఆధ్వర్యంలో జరిగిన 'రాష్ట్ర పరిశోధన, విస్తరణ మండలి' సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. దక్షిణ భారత రాష్ట్రాల్లో ఉద్యాన పంటల సాగు, విస్తీర్ణం పెంపుకు తెలంగాణ అత్యంత అనుకూలమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

పంట వైవిధ్యీకరణలో భాగంగా వరి, పత్తి పంటలకు భవిష్యత్తులో సరైన ప్రత్యామ్నాయం ఉద్యాన రంగమేనని, దీని ద్వారానే రైతులకు ఆదాయ మార్గాలు పెరుగుతాయని ఆయన స్పష్టం చేశారు. ఆధునిక సాంకేతికతను రైతులకు చేరువ చేయడం ద్వారా ఇది సాధ్యమవుతుందన్నారు. ప్రస్తుతం ఎదురవుతున్న కూలీల కొరతను అధిగమించేందుకు యాంత్రీకరణ (మెకనైజేషన్) ఆధారిత ఉద్యాన సాగుపై ముమ్మర పరిశోధనలు చేపడుతున్నట్లు తెలిపారు. అలాగే జీవన ఎరువులు, జీవన పురుగుమందుల లభ్యత పెరిగినప్పుడే సేంద్రీయ సాగుకు పునాది పడుతుందని, సూక్ష్మధాతు పోషకాల వాడకంతో దిగుబడులను గణనీయంగా పెంచవచ్చని వివరించారు.

భవిష్యత్తులో కృషి విజ్ఞాన కేంద్రాలు, రైతు ఉత్పత్తి సంస్థల ద్వారా కూరగాయల పంటల్లో విత్తనోత్పత్తి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు రాజి రెడ్డి వెల్లడించారు. రైతులకు ఉత్పత్తి ఖర్చులు తగ్గించేందుకు వాతావరణ ఆధారిత సూచనలు ఎప్పటికప్పుడు అందిస్తామని, అంటు కూరగాయ మొక్కలపై జరుగుతున్న పరిశోధన ఫలితాలను త్వరలోనే రైతులకు అందుబాటులోకి తెస్తామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఛాన్స్లర్ డాక్టర్ ఎస్.డి. శికామణి, విత్తన ధ్రువీకరణ అథారిటీ డైరెక్టర్ ఏ. కిరణ్ కుమార్, బోర్డు సభ్యులు పంకజ్ రెడ్డి, ఏపూర్ అనిల్, రైతు నాయకులు నంద్యాల నరసింహా రెడ్డి, లోకసాని పద్మా రెడ్డి, జైపాల్ రెడ్డి, పరిశోధన సంచాలకులు డాక్టర్ లక్ష్మీనారాయణ, విస్తరణ సంచాలకులు డాక్టర్ టి. సురేష్ కుమార్, రిజిస్ట్రార్ భగవాన్, డీన్ డాక్టర్ చీనా, పలువురు శాస్త్రవేత్తలు మరియు రైతులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో దాహార్తి తీర్చండి.. కలెక్టర్ అంకిత్ ఆదేశం

- చర్ల, దుమ్ముగూడెం మండలాలపై ప్రత్యేక దృష్టి సారించాలి
- మిషన్ భగీరథ మరమ్మత్తులకు 24 గంటలే గడువు
- వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులకు దిశానిర్దేశం



**భద్రాచలం, ఏప్రిల్ 25 (డిడి9 వార్త)**

ఎండలు ముదురుతున్న నేపథ్యంలో ఏజెన్సీ ప్రాంతాల్లో భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని, గిరిజన గ్రామాల్లో మంచినీటి ఎద్దడి తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ నుంచి ఎంపీడీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు.

యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు మండల స్థాయి అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కలెక్టర్ స్పష్టం చేశారు. మిషన్ భగీరథ పైపులైన్ల లీకేజీలు లేదా మోటార్ల సమస్యలు ఉంటే 24 గంటల్లోపు పరిష్కరించి సరఫరాను పునరుద్ధరించాలన్నారు. ప్రతి పనికి సంబంధించిన స్టేటస్ రిపోర్టును తనకు పంపాలని ఆదేశించారు. అవసరమైన చోట ట్యాంకర్లు, జనరేటర్లను సిద్ధంగా ఉంచుకోవాలని, ఎక్కడైనా సమస్య తీవ్రంగా ఉంటే జిల్లా కలెక్టరేట్‌లోని హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని సూచించారు. మారుమూల గ్రామాలపై నిఘా ముఖ్యంగా చర్ల, దుమ్ముగూడెం మండలాల్లోని పూసగుప్ప, బోధవెల్లి, కూర్నవల్లి, లక్ష్మీపురం, సుబ్బంపేట వంటి మారుమూల గ్రామాల్లో నీటి కొరత రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో బోర్లన్నీ పని చేసేలా చూడాలని, అవసరమైతే ట్యాంకర్ల ద్వారా ప్రత్యామ్నాయ సరఫరా చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.

**అప్రమత్తంగా ఉన్నాం: ఐటీడీఏ పీవో రాహుల్**

ఈ సందర్భంగా భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ మాట్లాడుతూ.. ఏజెన్సీ మండలాల్లో మంచినీటి సమస్య తలెత్తకుండా ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో నిరంతరం మానిటరింగ్ చేస్తున్నామని కలెక్టర్‌కు వివరించారు. విద్యుత్ అంతరాయాలు, సోలార్ పంపుల మరమ్మత్తులు, బోర్వెల్ రిపేర్లను వెంటనే పూర్తి చేసి గిరిజనులకు నీటి కష్టాలు లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ పవర్ వేణు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతకు ప్రజా ప్రభుత్వం అండ

- కాంగ్రెస్ సర్కార్ రైతు పక్షపాతి.
- రైతు సంక్షేమానికి పెద్దపీట.
- ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.



**డిడి9వార్త / పెద్దపల్లి ఏప్రిల్ 26:**

పెద్దపల్లి మండలం రాఘవాపూర్ మరియు అప్పన్నపేట గ్రామంలోని వడ్ల కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో మరియు రైతులతో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే,ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఆరుగాలం శ్రమించి పంటలు పండిస్తున్న అన్నదాతలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో పాలకులు కోతల పేరిట రైతుల శ్రమను దోచుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ సర్కార్ రైతులకు అండగా ఉంటూ రైతులకు కొనుగోళ్ల విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకుంటూ రైతుల మన్నలు పోతుందని స్పష్టం చేశారు. రైతుల ప్రభుత్వం సూచించిన విధంగా ధాన్యానికి 15 శాతం తేమ వచ్చేలా చూడాలని కోరారు. వర్షం కురిసిన కూడా ఇబ్బందులు లేకుండా అన్ని రకాల చర్యలను తీసుకోవాలని అధికారులకు సూచించడం జరిగింది అలాగే వివిధ రకాల ధాన్యానికి సంబంధించిన రేట్లను సూచించే పట్టికలను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. పెద్దపల్లి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం చేస్తున్నామని వాటిని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చెర్మన్,వ్యవసాయ మార్కెట్ చైర్మన్, డైరెక్టర్లు, పలు గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, రైతుకు మరియు తదితరులు పాల్గొన్నారు.



# ఓటర్ల సర్వే పకడ్బందీగా చేపట్టాలి

- బీఎల్ఓలకు తహసీల్దారు ధనియాల వెంకటేశ్వర్లు ఆదేశం

**భద్రాచలం, ఏప్రిల్ 25 , డిడి9 వార్త**

భారత ఎన్నికల సంఘం నిర్వహించ తలపెట్టిన స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ కార్యక్రమాన్ని నిర్వహించే బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో సమాచారాన్ని సేకరించి పకడ్బందీగా ఓటర్ల సర్వే ప్రక్రియను నిర్వహించాలని తహసీల్దారు దనియాల వెంకటేశ్వర్లు బీఎల్వోలను ఆదేశించారు. శనివారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా భద్రాచలం పట్టణంలో విధులు నిర్వహించనున్న బిఎల్ఓ లతో తాసిల్దార్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రస్తుత ఓటరు జాబితాలో ఉన్న ఓటర్లు 2002వ సంవత్సరంలో ఏ ప్రాంతంలో జీవించి ఉన్నారో ఎక్కడ ఓటు వేశారు సమగ్ర సమాచారాన్ని సేకరించాలని ఆదేశించారు. అర్హత ఉన్న ఏ ఒక్క ఓటు రద్దు కాకుండా చూడాలని స్పష్టం చేశారు. భద్రాచలంలో ఓటు కలిగి ఉండటంతో పాటు మరే ఇతర ప్రాంతంలో కూడా ఓటు కలిగి ఉన్నారో లేదో సమగ్రంగా సర్వే నిర్వహించాలని తెలిపారు. ఎప్పటి పనిని అప్పుడు సంబంధిత అధికారులకు తెలియపరచాలని విధులలో నిర్లక్ష్యం వహించవద్దని కోరారు. ఈ సమాజంలో బూత్ స్థాయి అధికారులు మరికొన్న సందేహాలను తాసిల్దార్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ కీర్తి బిఎల్ఓ లు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు..

- పేదవారి సొంతింటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్న ఎమ్మెల్యే..
- ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అందిపుచ్చుకోవాలని పిలుపు.

**మణుగూరు. ఏప్రిల్ 25 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం, అశోక్ నగర్ ప్రాంతానికి చెందిన లబ్ధిదారురాలు శామల భాగ్యలక్ష్మి ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతన గృహాన్ని పరిశీలించి, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ప్రతి అర్హుడైన లబ్ధిదారునికి ఇల్లు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.

ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచిస్తూ, ప్రభుత్వం అందిస్తున్న సేవలను మరింత సమర్థంగా ప్రజలకు చేరవేయడానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనరల్ సెక్రెటరీ పోలమూరి రాజు, సమితి సింగారం సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, మాజీ సర్పంచ్ దొబ్బల వెంకటప్పయ్య, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర నాయకులు సామా శ్రీనివాసరెడ్డి, వార్డు సభ్యులు రహీం పాషా, కోల పిన్ని మానస, కృష్ణవేణి, మహిళా అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య, వేముల స్వరూప, కురం రవి, మహిళా నాయకురాలు వరలక్ష్మి పాల్గొన్నారు.





# ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీపై 26న ఇందిరాపార్క్‌లో మహా ధర్నా

**జనగామ ఏప్రిల్ 25(డిడి 9వార్త ) బ్యూరో**

జనగామలో పోస్టర్ ఆవిష్కరణ - ప్రత్యేక చట్టం, ఆర్టీఈ అమలు కోసం డిమాండ్

ప్రైవేట్ విద్యాసంస్థల అధిక ఫీజుల దోపిడీకి వ్యతిరేకంగా ఈ నెల 26న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించనున్న మహా ధర్నాకు సంబంధించి పోస్టర్‌ను జనగామ జిల్లా అధ్యక్షుడు కట్ల సదానందం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగం పూర్తిగా వాణిజ్యవత్కరణ దిశగా సాగుతోందని విమర్శించారు. విద్యా హక్కు చట్టం2009 అమలు పరంగా ప్రభుత్వ వైఫల్యం స్పష్టమవుతోందని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల ఫీజులపై నియంత్రణ లేకపోవడంతో సామాన్య, మధ్యతరగతి తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఫీజుల నియంత్రణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలని, ఆర్టీఈ చట్టం కింద 25 శాతం ఉచిత విద్యను రాష్ట్రవ్యాప్తంగా కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్య అందరికీ అందుబాటులోకి రావాలంటే అసమానతలు తొలగాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు తీన్మార్ మల్లన్న పిలుపు మేరకు నిర్వహించనున్న ఈ ధర్నాలో తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు, ప్రజాసంఘాలు భారీగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గడ్డం కృష్ణ, మైనార్టీ అధ్యక్షుడు బబ్బులు, యూత్ నియోజకవర్గ అధ్యక్షుడు బోడా రమేష్, సీనియర్ నాయకులు అంజాద్ పాషా, జలీల్, పాషా తదితరులు పాల్గొన్నారు.



# జాగీర్‌లో నేడు హిందూ సమ్మేళనం

- **రూ.2.11 లక్షల విరాళం అందజేసిన**
- **మాజీ ఉప సర్పంచ్ నీరుడు శేఖర్ ముదిరాజ్**

**రాజేంద్రనగర్ ఏప్రిల్ 25 డిడి 9 వార్త**

బండ్లగూడ జాగీర్‌లో నేడు సాయంత్రం నిర్వహించనున్న హిందూ సమ్మేళనం కార్యక్రమానికి నిర్వాహకులు విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నారు. హిందూ సమాజ ఐక్యతను బలోపేతం చేయడం,భారతీయ సంస్కృతి-సంప్రదాయాల పరిరక్షణ ప్రధాన లక్ష్యంగా ఈ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే బండ్లగూడ జాగీర్ మున్సిపాలిటీ పరిధిలోని పలు కాలనీలలో ప్రచార కార్యక్రమాలు చేపట్టి,ప్రతి హిందూ బంధువు కుటుంబ సమేతంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు పిలుపునిస్తున్నారు.ఈ నేపథ్యంలో హిందూ సమ్మేళనం కమిటీ సభ్యులు కిస్మత్‌పూర్ మాజీ ఉప సర్పంచ్ నీరుడు శేఖర్ ముదిరాజ్‌ను ఆహ్వానించగా, ఆయన స్పందిస్తూ కార్యక్రమ నిర్వహణకు తన వంతు సహకారంగా రూ.2,11,000 విరాళం అందజేశారు.ఈ ఆర్థిక సహాయం సమ్మేళనం విజయవంతానికి తోడ్పడుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా కమిటీ సభ్యులు శేఖర్ ముదిరాజ్ సేవా భావాన్ని అభినందిస్తూ, సమాజంపై ఆయనకున్న నిబద్ధత ప్రశంసనీయమని తెలిపారు.ఆయన అందించిన సహకారం ఇతరులకు కూడా ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు.ఇదిలా ఉండగా, శేఖర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. హిందూ సమాజ ఐక్యత కోసం ఇలాంటి సమ్మేళనాలు అవసరమని అన్నారు.మన సంస్కృతి,సంప్రదాయాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని,ఈ కార్యక్రమం సమాజంలో చైతన్యం పెంపొందించే వేదికగా నిలవాలని ఆకాంక్షించారు.జాగీర్ పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# భద్రాద్రిలో చారిత్రక ఘట్టం

- **నేడే 72 మూలమూర్తులకు 'కళావాహన'**
- **చినజీయర్ స్వామి ఆధ్వర్యంలో 'జీర్ణోద్ధరణకు అనుజ్ఞ'..**
- **15 ఉప ఆలయాల్లోని 72 మూలమూర్తుల తరలింపు**
- **రూ.351 కోట్లతో ఆలయ విస్తరణ పనులు**
- **మధ్యాహ్నం 3 గంటల వరకు భక్తులకు దర్శనాలు రద్దు**
- **బాలాలయానికి తరలనున్న దేవతామూర్తులు**



**భద్రాచలం, ఏప్రిల్ 25 , డిడి9 వార్త**

భద్రాచలంలోని శ్రీ సీతారామ చంద్రస్వామి వారి ఆలయంలో నేడు అరుదైన ఘట్టం ఆవిష్కృతం కానుంది. రామాలయంలో రూ.351 కోట్లతో ఆలయ విస్తరణ పనులు చేపట్టనున్న నేపథ్యంలో నేడు ఆలయంలో జీర్ణోద్ధరణకు అనుజ్ఞ తీసుకునేందుకు త్రిదండి చినజీయర్‌స్వామి ఆద్వర్యంలో కళావాహన నిర్వహించనున్నారు. ప్రధాన ఆలయం మినహా మిగతా ఒకేసారి 15 ఆలయాల్లోని 72 మూలమూర్తులకు కళావాహన నిర్వహించనున్నారు. ఇందుకోసం ఆలయంలో పని చేసే వైదిక సిబ్బందితో పాటు విశ్రాంత సీనియర్ వైదిక సిబ్బంది సేవలను తీసుకుంటున్నారు. అదేవిధంగా యాదగిరిగుట్ట, ధర్మపురి, సింహాచలం నుంచి 40 మంది రుత్వికులు తరలిరానున్నారు. జీర్ణోద్ధరణకు అనుజ్ఞ సమయంలో 30 కలశాలలో పవిత్ర గోదావరి నుంచి తీర్థాన్ని సేకరించి ఆలయానికి తీసుకురానున్నారు. ఈ కళావాహన కార్యక్రమంలో పాల్గొనేం దుకు చినజీయర్ స్వామి శనివారం భద్రాచలం చేరుకున్నారు. నేడు జరిగే కళావాహన, జీర్ణోద్ధరణ అనుజ్ఞ కార్యక్రమంలో పాల్గొని వైదిక సిబ్బందికి దిశా నిర్దేశం చేయనున్నారు. 72 మూలమూర్తులకు ఒకేసారి కళావాహన నిర్వహించి జీర్ణోద్ధరణకు అనుజ్ఞ తీసుకోనున్నారు. అనంతరం ఆయా మూలమూర్తులను రంగనాయకుల గుట్టపై ఉన్న ధ్యానమందిరంలో ఏర్పాటు చేసిన బాలాలయంకు తరలించనున్నారు. అక్కడ మూలమూర్తులకు ఆరాధన, వేద పారాయణం, పూజా కార్యక్రమాలను నించనున్నారు. నిర్మాణ పనులు పూర్తయిన అనంతరం తిరిగి మూలమూర్తులను కొత్తగా నిర్మించే ఉప ఆలయాల్లో ప్రతిష్టాపన చేయనున్నారు. అలాగే లక్ష్మీతాయారు అమ్మవారు, ఆండాళ్లమ్మవారి విగ్రహాలను రామాలయంలోని ప్రధాన ఆలయంలో ఉంచేందుకు ఏర్పాట్లు చేశారు.

**భక్తులకు దర్శనాల నిలిపివేత**

రామాలయంలో నేడు కళావాహన సేవ నిర్వహణ కారణంగా భక్తులకు తెల్లవారుజాము నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు దర్శనాలు నిలిపివేయనున్నారు. 3 గంటల తరువాత దర్శన సౌకర్యం కల్పిస్తారు. కళావాహన రామాలయంలోని నిత్యకల్యాణ వేదిక ఆవరణలో నిర్వహించనుండగా, 72 మూలమూర్తులకు కళావాహన సేవను సుమారు 100 మంది వైదిక పెద్దల సమక్షంలో నిర్వహించనుండటంతో భక్తులను రామాలయంలోకి అనుమతించడం లేదు.

**వంద మందికి పైగా వైదిక పెద్దల ఆధ్వర్యంలో**

రామాలయంలో నేడు నిర్వహించే కళావాహన సేవకు రామాలయంలో విధులు నిర్వహించే 30 మంది వైదిక బృందంతో పాటు యాదగిరిగుట్ట, ధర్మపురి, సింహాచలంతో పాటు పాంచరాత్రాగమ పండితులు 50 మంది వరకు హాజరు కానున్నారు. అలాగే ఇతర పరిచారక సిబ్బందితో కలిపి వంద మంది వరకు వైదిక బృందం కళావాహన సేవలో పాల్గొననున్నారు. ఇప్పటికే దీనికి సంబంధించి భద్రాద్రి దేవస్థానం ఈవో కె.డా. మోదర్రావు, స్థానాచార్యులు కేఈ స్థలశాయి, ప్రధాన అర్చకులు అమరవాది విజ యరాఘవన్, కోటిరామస్వరూప్ రాఘవాచార్యులతో పాటు ప్రధాన వైదిక సిబ్బంది పలుమార్లు చర్చించి ఏర్పాట్లను పూర్తి చేశారు. రామాలయంలో జీర్ణోద్ధరణకు అనుజ్ఞ ప్రక్రియకు అంకురార్పణ నిర్వహించారు. ఈ సమయంలో పవిత్ర గోదావరి నది నుంచి 30 కలశాలలో పవిత్ర గోదావరి నుంచి తీర్థాన్ని సేకరించి ఆలయానికి తీసుకురానున్నారు. అనంతరం యాగశాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్సవ ఆవాహన పూర్తి చేశారు. కలశాలలో నీటితో నేడు కళావాహన సేవ నిర్వహించనున్నారు.





## విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని
# ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

- **క్రీడలు, కళల్లో ప్రతిభ చాటి జాతీయ స్థాయిలో రాణించాలి**
- **వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు**

**భద్రాచలం, ఏప్రిల్ 25 డిడి9 వార్త**

గిరిజన విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా, తమలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసి క్రీడలు, కళారంగాల్లో జాతీయ స్థాయిలో రాణించాలని భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు పిలుపునిచ్చారు. శనివారం భద్రాచలం పట్టణంలోని గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాలలో, ఐటీడీఏ ఆధ్వర్యంలో 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా ఏర్పాటు చేసిన ఉమ్మడి ఖమ్మం జిల్లా గిరిజన విద్యార్థుల వేసవి శిక్షణ శిబిరాన్ని ఐటీడీఏ పీవో బి. రాహుల్‌తో కలిసి ఆయన ప్రారంభించారు.

గోల్ ఉంటేనే విజయం సాధ్యం..

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా విద్యార్థులు కష్టపడి చదివి ప్రయోజకులు కావాలన్నారు. ప్రతి విద్యార్థి చిన్నతనం నుంచే ఒక లక్ష్యాన్ని (Goal) నిర్దేశించుకోవాలని, ఇష్టపడి చదివితే ఏదైనా సాధ్యమేనని పేర్కొన్నారు. విద్యార్థుల్లోని నైపుణ్యాలను వెలికితీసేందుకే ఇలాంటి వేసవి శిబిరాలు నిర్వహిస్తున్నామని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

స్టేజ్ ఫియర్ వదిలి ఆత్మవిశ్వాసం పెంచుకోవాలి: పీవో బి. రాహుల్

ఐటీడీఏ పీవో బి. రాహుల్ మాట్లాడుతూ.. ఈ నెల 25 నుండి మే 9 వరకు 15 రోజుల పాటు జరిగే ఈ శిబిరంలో యోగా, డ్యాన్స్, పెయింటింగ్, ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్, వ్యాసరచన, దేశభక్తి గీతాల వంటి అంశాల్లో నిపుణులతో శిక్షణ ఇప్పిస్తున్నట్లు తెలిపారు. ఇటువంటి కళలు నేర్చుకోవడం వల్ల విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, స్టేజ్ ఫియర్ పోయి బహిరంగంగా మాట్లాడే ధైర్యం వస్తుందని అన్నారు. చదువుతో పాటు ఆటపాటల్లో కూడా రాణిస్తేనే సమాజంలో గుర్తింపు లభిస్తుందని ఆయన విద్యార్థులకు సూచించారు.

50 పాఠశాలల నుండి 200 మంది ఎంపిక..

డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అశోక్ మాట్లాడుతూ.. ఐటీడీఏ పరిధిలోని 50 ఉన్నత పాఠశాలల నుండి ప్రతిభావంతులైన 200 మంది విద్యార్థులను (100 మంది బాలికలు, 100 మంది బాలురు) ఈ శిబిరానికి ఎంపిక చేసినట్లు తెలిపారు. బాలికలకు ఆశ్రమ పాఠశాలలో, బాలురకు వికాసం పాఠశాలలో శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. శిబిరం సజావుగా సాగేందుకు ప్రత్యేక ఇన్చార్జిలను, నిపుణులైన ఆర్పీలను నియమించినట్లు వెల్లడించారు. అనంతరం విద్యార్థులకు క్రీడా సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏసీఎంవో రమేష్, జీసీడీఓ అలివేలు మంగతాయారు, క్యాంప్ ఇన్చార్జిలు సుభద్ర, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి పనుల్లో కూలీల గోస...
# పట్టించుకునేది ఎవరు?

- ఎండలో పనులు... తీవ్ర ఇబ్బందులు
- నీడ లేక, తాగునీరు లేక అలమటిస్తున్న కార్మికులు
- వడదెబ్బ నివారణ చర్యలు పూర్తిగా గల్లంతు
- మజ్జిగ, మందుల పంపిణీ ఎక్కడా కనిపించని పరిస్థితి
- ఉదయం 6కే పనులు... 8కే ఎండతో ఇబ్బంది
- ఎండ తీవ్రతలోనే పనులు కొనసాగిస్తున్న కూలీలు
- ఎంపీడీఓ, ఎంపీఈఓ తనిఖీలు లేవని ఆరోపణలు
- ఫీల్డ్ అసిస్టెంట్ల నిర్లక్ష్యంపై విమర్శలు
- ప్రభుత్వ నిధులు ఉన్నా... సౌకర్యాలు మాత్రం సున్నా



**ఏటూరునాగారం క్రైమ్ , ఏప్రిల్ 26 (డీడీ9 వార్త):**

పొట్టకూటి కోసం ఉపాధి హామీ పనులకు వెళ్లే కూలీల గోస ఎవరూ పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. మండలవ్యాప్తంగా గ్రామాల్లో ఉపాధి పనులు కొనసాగుతున్నప్పటికీ, కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రతి రోజు ఉదయం 6 గంటలకే పనులకు వెళ్లే కూలీలు, ఉదయం 8 గంటలకే ఎండ తీవ్రత పెరగడంతో ఇబ్బందులు పడుతున్నారు. మండుతున్న ఎండలోనే పనులు చేయాల్సి వస్తోందని వారు వాపోతున్నారు. అయితే, పనిస్థలాల్లో నీడ కోసం షెడ్లు ఏర్పాటు చేయకపోవడం, తాగునీటి సౌకర్యం లేకపోవడం కూలీలను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తోంది. వడదెబ్బలు తగలకుండా ఉండేందుకు మజ్జిగ ప్యాకెట్లు, తాగునీరు పంపిణీ చేయాల్సి ఉన్నప్పటికీ, అవి ఎక్కడా కనిపించడం లేదని కూలీలు చెబుతున్నారు. ఎవరైనా వడదెబ్బకు గురైతే అవసరమైన మందులు కూడా అందుబాటులో లేవని ఆరోపిస్తున్నారు. ఉపాధి పనుల పర్యవేక్షణలో భాగంగా ఎంపీడీఓ, ఎంపీఈఓ వంటి అధికారులు తనిఖీలు నిర్వహించాల్సి ఉన్నప్పటికీ, అలాంటి చర్యలు కనిపించడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు నుంచి ఏపీఎం వరకు నిర్లక్ష్య ధోరణి స్పష్టంగా కనిపిస్తోందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వం కూలీల కోసం అవసరమైన నిధులు విడుదల చేస్తున్నప్పటికీ, అవి సరైన విధంగా వినియోగం కావడం లేదని స్థానికులు అంటున్నారు. అధికారులు కూలీల సమస్యలను పట్టించుకోకుండా ఉండటం వల్ల పరిస్థితి రోజురోజుకీ దిగజారుతోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఇక ఆశా వర్కర్లు కూడా పనిస్థలాలకు రావడం లేదని, తమను ఎవరూ పిలవడం లేదని తెలిపారు. దీంతో కూలీల ఆరోగ్య భద్రత మరింత ప్రమాదంలో పడుతోందని అంటున్నారు. మండలవ్యాప్తంగా ఉపాధి పనులు జరుగుతున్నప్పటికీ, కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించకపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. వెంటనే అధికారులు స్పందించి నీడ, తాగునీరు, వైద్య సదుపాయాలు కల్పించాలని కూలీలు డిమాండ్ చేస్తున్నారు.





## ఉపాధి పనులను పరిశీలించిన ఎంపీడీవో

**చర్ల, ఏప్రిల్ 25(డిడి 9 వార్త)**

చర్ల మండలం కుదునూరు గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను శనివారం ఎంపీడీవో కె.ఈదయ్య , ఏపీఓ యు.సాంబశివరావు పరిశీలించారు. ఉపాధి పనికి మరింత మంది ఉపాధి కూలీలు హాజరుకావాలని ఎంపీడీవో పిలుపునిచ్చారు. అనంతరం దేవరపల్లి, సత్యనారాయణపురం పంచాయతీ ల్లోని నర్సరీలను సందర్శించారు. తదనంతరం పని జరిగే ప్రదేశంలో తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, టెంట్, ఫస్ట్ ఎయిడ్ కిట్ తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలని ఎంపీడీవో పంచాయతీ అధికారులకు సూచించారు. ఈ మేరకు వ్యవసాయ పనులు కూడా అయిపోయిన కారణంగా ప్రతి ఒక్కరు ఉపాధి పనులకు హాజరై ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ జి.బాలకృష్ణ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడీ సెంటర్‌లో, చిన్నారులకు నాణ్యమైన విద్య

**గోవిందరావుపేట, ఏప్రిల్ 25 (డిడి 9 వార్త)**



మండలంలోని పస్రా 4 అంగన్వాడీ సెంటర్‌లో ఎర్లీ చైల్డ్‌హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ డే మరియు గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంగన్వాడీ స్థాయి పర్యవేక్షణ కమిటీ అధ్యక్షురాలు ఏం . కోటేశ్వరి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోకుండా చిన్నారులకు నాణ్యమైన విద్య అందిస్తున్నాయని తెలిపారు. ఆటపాటల ద్వారా చిన్నారులకు సులభంగా బోధన జరుగుతుందని, ఇది పిల్లల మానసికాభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. అలాగే గర్భిణీలు, బాలింతలు అంగన్వాడీ కేంద్రంలో అందించే పౌష్టికాహారాన్ని తప్పనిసరిగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ పద్మారాణి, ఆయా రాజ్యం, తల్లులు, కమిటీ సభ్యులు, చిన్నారులు పాల్గొన్నారు.

## దశ దిన ఖర్మలకు శ్రీ రామ కృష్ణ సేవా ట్రస్ట్ ఆర్థిక సహాయం

- బాధిత కుటుంబాన్ని పరామర్శించి,ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేసిన శ్రీ రామకృష్ణ సేవా ట్రస్ట్ చైర్మెన్ బాడిశ నాగరమేష్



**మంగపేట ఏప్రిల్ 25డీడీ9వార్త**

మంగపేట మండలం పాలయి గూడెం గ్రామం లో జక్కా నర్సింహా రావు తల్లి జక్కా కాంతమ్మ ఇటీవల అనారోగ్యం కారణాల వల్ల మరణించగా గ్రామస్తుల నుండి విషయం తెలుసు కున్న శ్రీ రామ కృష్ణ సేవ ట్రస్ట్ చైర్మన్ బాడిశ నాగరమేష్ గ కాంతమ్మ దశ దిన ఖర్మలకు విచ్చేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికీ మనోధైర్యం చెప్పి 5000రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. పిలవగానే వెంటనే వచ్చి సహాయం చేసిన నాగరమేష్ కి అక్కడి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియ జేశారు ఈ కార్యక్రమం లో పాలయి గూడెం brs గ్రామ అధ్యక్షులు కరకాపల్లి నర్సింహా రావు, బాడిశనవీన్, మండల సంతోష్, మునిగల మహేష్, తేల్ల సురేష్, కట్ట నాగేంద్రబాబు, పిట్ట చంటి, పిట్ట వెంకటేష్, సాధన పెల్లి వీరయ్య, సందీప్, పిట్ట సురేందర్రావు, బియ్యని శ్రీను, కాకర్ల స్రవంత్, చిక్కుల మనోజ్, తేల్ల నాగేష్, చెడలగడ్డ సాయి సోషల్ మీడియా వారియర్ మునిగేల నరేష్ పాల్గొన్నారు

## వాసవి మాత జయంతి సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం వాసవి మాత జయంతిని రాష్ట్ర పండుగ గుర్తింపు..

**అశ్వరావుపేట:ఏప్రిల్ 25(డిడి 9 వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట లో మున్సిపాలిటీలో ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో

ఈరోజు 10 గంటలకు పొట్టి శ్రీరాములు విగ్రహం దగ్గర రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయటం జరిగినది. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు ప్రత్యేక గుర్తింపు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి మా ఆర్య వైశ్యుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన వాసవి క్లబ్ అధ్యక్షులు జల్లెపల్లి దేవరాజు ఈకార్యక్రమం . వాసవి క్లబ్ ఆర్యవైశ్య సంఘం చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో జరిగినది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు వాసవి క్లబ్ జోన్ చైర్మన్ మహాత్మ ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ జల్లిపల్లి దేవరాజు మాజీ జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ శీమకుర్తి వెంకటేశ్వరరావు వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం ప్రెసిడెంట్ కంచర్ల రామారావు మెడికల్ షాప్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కొనిజర్ల ఉమామహేశ్వరరావు దేవస్థాన మాజీ ప్రెసిడెంట్ ముత్తాసమాకర్ మండల ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ శీమకుర్తి శ్రీనివాస రావు వాసవి క్లబ్ ప్రెసిడెంట్ సమయ మంతుల మోహన్ గంగాధర్ రావు చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ కంచర్ల భాస్కర రావు మాజీ వాసవి క్లబ్ ప్రెసిడెంట్ సత్యవరపు బాలగంగాధర్ పట్టణ ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ జల్లిపల్లి లోకనాథ్ గుప్త వాసవి క్లబ్ మాజీ ప్రెసిడెంట్ కలకోటి సత్యనారాయణ దోపగుంట్ల శ్రీనివాసరావు వేముల వెంకట్రావు మొదలైన ఆర్యవైశ్య మిత్రులు ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## బ్రాహ్మణపల్లి ఇసుక రేవు నుంచి అర్ధరాత్రి అక్రమ ఇసుక తరలింపు

- అక్రమ రవాణాకు అధికారులు అడ్డుకట్ట వేసేనా?



**బోనకల్,ఏప్రిల్ 25,(డీడీ9 వార్త):**

మండలంలోని బ్రాహ్మణపల్లి ఇసుక రేవు నుంచి యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా కొనసాగుతున్నది. సంబంధిత ప్రభుత్వ విభాగాలు నిఘా పెట్టకపోవడంతోనే కొందరు ఇసుక వ్యాపారులు ధనార్జనే ధ్యేయంగా,ఇష్టారాజ్యంగా ఇసుక దందాను కొనసాగిస్తున్నారని స్థానిక ప్రజల నుంచి ఆరోపణలు వినిపిస్తున్నాయి.అర్ధరాత్రి నుంచి తెల్లవారుజాము వరకు మండలంలోని బ్రాహ్మణపల్లి రేవు నుంచి గత రెండూ మూడూ రోజుల నుంచి నాలుగైదు ట్రాక్టర్ల ద్వారా పలు గ్రామాలకు అర్ధరాత్రి నుంచి మొదలుకుని తెల్లవారుజాము వరకు ఇసుక ట్రాక్టర్లు తరిలిపోతున్నాయి.

**గ్రామస్థులకు నిద్ర కరువు**

ఇసుక వ్యాపారులు గుట్టుచప్పుడు కాకుండా అర్ధరాత్రి నుంచి మొదలుకుని తెల్లవారుజాము వరకు జన సంచారం లేని సమయంలో యథేచ్ఛగా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్నారు. రాత్రి వేళల్లో పలు గ్రామాలల్లోని కాలనీల నుంచి ఇసుక ట్రాక్టర్‌ల శబ్ధానికి నిద్ర పట్టడం లేదని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు.రాత్రీ సమయాల్లో ఇసుక వాహనాలు ఓవర్ స్పీడ్‌తో వెళ్తుండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**ప్రజల అవసరమే పెట్టుబడిగా**

ఇసుక రవాణా సక్రమమే అయితే పగటి వేళల్లో తరలించకుండా రాత్రి వేళలో ఎందుకు తరలిస్తున్నారని పలు గ్రామాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఎవరైనా ఫిర్యాదు చేస్తే రెవెన్యూ, పోలీసు శాఖ అధికారులు తనిఖీలు చేసి, ఇసుక, వాహనాలను స్వాధీనం చేసుకుని, నామమాత్రపు జరిమానాలు విధిస్తూ వదిలేస్తున్నారని ఆరోపిస్తున్నారు. గ్రామాల్లో ఇంటి నిర్మాణ పనులు చేసుకోనే వారి అవసరాలను ఆసరాగా చేసుకుని, ఇసుక వ్యాపారులు ఒక్కో ట్రాక్టర్ ట్రిప్పుకు రూ. 5 వేల నుంచి 6 వేల వరకు వసూలు చేస్తున్నట్లు చెబుతున్నారు

**చోద్యం చూస్తున్న అధికారులు**

అర్ధరాత్రి నుంచి తెల్లవారుజాము వరకు ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నా రెవెన్యూ, పోలీసు శాఖ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు ఇసుక అక్రమ రవాణాపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.